ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పేజీలు : 4 సంపుటి : 01 - సంచిక 197 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ బుధవారం 23- 10 - 2024 వెల - 2
Digital Edition

# విద్యార్థులకు తీరని శాపం..!

## పారిశుద్ధ్య లోపంలో అంగన్వాడి సెంటర్ - 1
## కొత్త భవనాలకు నిధులు ఉన్న ప్రారంభం కానీ స్కూలు



పాములపాడు, అక్టోబర్ 22, ( రిపబ్లిక్ న్యూస్ )

నంద్యాల జిల్లా పాములపాడు మండలం రుద్రవరం గ్రామంలో సమస్యలకు పరిష్కారం లేని గ్రామంగా మారింది. విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి వెళ్లే విద్యార్థులకు తీరని కష్టం వాటిల్లింది. చదువుకోవడానికి గదులు లేవు, ఉన్న గదిలో వర్షం పడితే చినుకు చినుకు కారుతుంది. మూత్రశాలకు వెళ్లడానికి బాత్రూములకు డోర్లు లేవు, స్కూల్ కి వెళ్లడానికి బురదలో నడవవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి సమస్యల ద్వారా విద్యార్థులు సతమతమవుతున్నారు. నేషనల్ హైవే రోడ్డు విస్తరణలో ప్రాథమిక పాఠశాలను కూల్చివేశారు. ఈ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు 65 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు విద్య బోధనలు నేర్పిస్తున్నారు. నేషనల్ హైవే విస్తరణలో 8 నెలలుగా పాఠశాలను కూల్చివేశారు. రోడ్డు విస్తరణలో పోయిన పాఠశాలకు నూతన భవనాలకు 64 లక్షలు ప్రభుత్వం నిధులు అందించారు. నూతన భవనానికి స్థలం సేకరణ చేపట్టకపోవడం భవన నిర్మాణం పై శ్రద్ధ తీసుకోకపోవడం అధికారులు చొరవ చూపడం లేదు. విద్యార్థులు మాత్రం విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు ఒకే రూమ్ లో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. ఉన్న గది కూడా వర్ష ప్రభావం వల్ల గదిలో వర్షానికి గోడలు తడిచి , చినుకు చినుకు గదిలో కారుతూ గోడలు తడిచి పోతున్నాయి. వర్షం కురిసిన ప్పుడల్లా పాఠశాల చిత్తడిగా మారుతుండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. స్కూల్ గది తడిచిపోవడం ఎప్పుడైనా కూలిపోవచ్చని ప్రజలు చర్చించుకుంటున్నారు.



2లో




## ఏపీని డ్రోన్ హబ్‌గా మార్చడమే మా లక్ష్యం : సీఎం

- మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ వేదికగా అమరావతి డ్రోన్ సమ్మిట్-2024
- సీఎం చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ప్రారంభమైన సమ్మిట్
- డ్రోన్స్... ఫ్యూచర్ గేమ్ ఛేంజర్స్ అన్న చంద్రబాబు
- ఇకపై డ్రోన్ పైలట్ ప్రాజెక్టులకు ఏపీ వేదిక అవుతుందని వ్యాఖ్య
- మరో 15 రోజుల్లో డ్రోన్ పాలసీ తీసుకువస్తామని వెల్లడి


వివరాలు 2లో

## వంగవీటి రాధాను పరామర్శించిన మంత్రి నారా లోకేశ్...

ఢిల్లీ అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)

ఇటీవల అస్వస్థతకు గురై కోలుకుంటున్న మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు పరామర్శించారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని విజయవాడ చేరుకున్న మంత్రి లోకేశ్.. తాడేపల్లి ప్రాతూరులోని వంగవీటి రాధా ఇంటికి స్వయంగా వెళ్లి ఆయనను పరామర్శించారు. రాధా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఈ క్రమంలో, వంగవీటి రాధా కుటుంబ సభ్యులతోనూ ఆత్మీయంగా ముచ్చటించారు. మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తమ ఇంటికి వచ్చి పరామర్శించడం పట్ల వంగవీటి రాధా కృతజ్ఞతలు తెలిపారు.



**ఇటీవల అస్వస్థతకు గురైన వంగవీటి రాధా**
**క్రమంగా కోలుకుంటున్న వైనం**
**నేడు ఢిల్లీ నుంచి వచ్చిన అనంతరం...**
**రాధా ఇంటికి వెళ్లిన లోకేశ్**

## కడప కలెక్టర్ శివశంకర్‌కి సుప్రీంకోర్టులో చుక్కెదురు



ఢిల్లీ అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)

కడప కలెక్టర్ లోతేటి శివశంక్‌కి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఐఏఎస్ క్యాడర్ విభజనలో తనకు అన్యాయం జరిగిందని డీఓపీటీ ఇచ్చిన ఉత్తర్వులను శివశంకర్ సవాలు చేశారు. తనను తెలంగాణకు కేటాయిస్తూ కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. క్యాట్, హైకోర్టు తన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోకపోవడంతో సుప్రీంకోర్టును కడప కలెక్టర్ శివ శంకర్ ఆశ్రయించారు.

## ఇలాంటి వాళ్లు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడడం సిగ్గుచేటు: హోంమంత్రి అనిత



- ఇటీవల అత్యాకోడళ్లపై అత్యాచారం
- బద్వేలులో ప్రేమోన్మాది చేతిలో ఇంటర్ విద్యార్థిని బలి
- కూటమి ప్రభుత్వ పెద్దలను లక్ష్యంగా చేసుకున్న వైసీపీ నేతలు
- రేపు బద్వేలులో ఇంటర్ విద్యార్థిని కుటుంబీకులకు జగన్ పరామర్శ
- వైసీపీ విమర్శలకు నేడు ఘాటుగా బదులిచ్చిన హోంమంత్రి అనిత

2లో

అత్తాకోడళ్లపై అత్యాచారం, బద్వేలులో ప్రేమోన్మాది చేతిలో ఇంటర్ విద్యార్థిని హత్యకు గురికావడం వంటి అంశాల్లో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శిస్తుండడం తెలిసిందే. సీఎం చంద్రబాబును, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను, మంత్రి నారా లోకేశ్ ను, హోంమంత్రి అనితను వైసీపీ నేతలు లక్ష్యంగా చేసుకుని వాగ్బాణాలు విసురుతున్నారు.

అంతేకాదు, వైసీపీ అధినేత జగన్ రేపు బద్వేలు వెళ్లి ఇంటర్ విద్యార్థిని కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. దీనిపై ఏపీ హోంమంత్రి అనిత స్పందించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో అనిత మీడియా సమావేశం నిర్వహిం చారు. నేరస్థులు, నేర చరిత్ర కలిగినవారు అధికార ముసుగులో వ్యవస్థల్ని దుర్వినియోగం చేసిన వారు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. చంద్రబాబు తన విజన్ తో పోలీస్ వ్యవస్థతో సహా వ్యవస్థలన్నిటినీ పునరుద్ధరిస్తుంటే... బాబాయిని చంపించిన వారు, గత ఐదేళ్లలో మహిళలపై జరిగిన వేల నేరాలపై స్పందించని పులివెందుల ఎమ్మెల్యే గారు

## కాంగ్రెస్ లో ఉండలేను: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

- జీవన్ రెడ్డి అనుచరుడు గంగారెడ్డి దారుణ హత్య
- కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంత కార్యకర్తలకే భరోసా లేదన్న జీవన్ రెడ్డి
- నీ పార్టీకో దండం అంటూ అడ్లూరి లక్ష్మణ్ పై ఆగ్రహం

తెలంగాణఅక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్) తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడు గంగారెడ్డి దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ హత్యను నిరసిస్తూ జీవన్ రెడ్డి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సొంత ప్రభుత్వంపైనే ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలకే భరోసా లేదని ఆయన అన్నారు. తాను ఎవరికీ భరోసా ఇచ్చే స్థితిలో లేనని చెప్పారు.

"నీకో దండం... నీ పార్టీకో దండం" అంటూ విప్ అడ్లూరి లక్ష్మణ్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జీవన్ రెడ్డికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఫోన్ చేయగా... తాను కాంగ్రెస్ పార్టీలో ఉండలేనని, పార్టీ కోసం తన నాలుగు దశాబ్దాల కష్టానికి మంచి బహుమతి ఇచ్చారంటూ ఫోన్ కట్ చేశారు.



## ఏ ముఖ్యమంత్రి చేయని దుర్మార్గాలు జగన్ చేశారు: గొట్టిపాటి రవికుమార్

- ముంబై హీరోయిన్ ను పోలీసు అధికారులతో వేధించారన్న గొట్టిపాటి
- రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నాశనం చేశారని విమర్శ
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టే దిశగా చంద్రబాబు పని చేస్తున్నారని కితాబు




వైసీపీ అధినేత జగన్ పై ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శలు గుప్పించారు. ఏ ముఖ్యమంత్రి చేయని దుర్మార్గపు పనులను ఐదేళ్ల పాలనలో జగన్ చేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను పట్టించుకోలేదని అన్నారు.

-మిగతా 2లో

## వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు..

అమరావతి అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)

చిరుత పులిని దారుణంగా చంపిన ఘటనపై ఏపీ ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిత్తూరు జిల్లా కౌండిన్య అభయారణ్యంలో



2లో

## ఏపీని డ్రోన్ హబ్‌గా మార్చడమే మా లక్ష్యం: సీఎం

ఏపీలోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అమరావతి డ్రోన్ సమ్మిట్-2024ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ వేదికగా ఈ సమ్మిట్ ప్రారంభమైంది. రెండు రోజులపాటు ఈ సమ్మిట్ జాతీయస్థాయిలో జరుగుతుందని అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. డ్రోన్ల వినియోగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే టాప్‌లో ఉండేలా ఈ సదస్సు తొలి అడుగు కావాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమం దేశంలోనే మొదటిది అని తెలిపారు. అలాగే డ్రోన్స్ అనేవి ఫ్యూచర్ గేమ్ ఛేంజర్స్ అని పేర్కొన్నారు.

ఏపీని డ్రోన్ హబ్‌గా మార్చడమే తమ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. విజయవాడ వరదల సమయంలో డ్రోన్ సేవలు కీలకంగా మారాయని గుర్తు చేశారు. రెస్క్యూ బృందాలు కూడా చేరుకోలేని చోటుకు డ్రోన్ల ద్వారా బాధితులకు ఆహారం, మెడిసిన్స్, తాగునీరు అందజేశామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలోనూ డ్రోన్స్ ఉపయోగపడతాయని తెలిపారు. ఎవరైనా తప్పు చేస్తే లైవ్ విజువల్స్‌తో సహా నిమిషాల్లో పట్టుకుని శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

ఇకపై డ్రోన్ పైలట్ ప్రాజెక్టులకు ఏపీ వేదిక అవుతుందన్నారు. మరో 15 రోజుల్లో డ్రోన్ పాలసీ తీసుకువస్తామని తెలిపారు. దీంతో పాటు డ్రోన్ సర్టిఫికేట్ ఏజెన్సీని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఓర్వకల్లులో 300 ఎకరాల భూమిని కూడా కేటాయిస్తామని చంద్రబాబు చెప్పారు. డ్రోన్ కంపెనీలకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. థింక్ గ్లోబల్లీ.. యాక్ట్ గ్లోబల్లీ తమ ప్రభుత్వ విధానమని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఏ ముఖ్యమంత్రి చేయని దుర్మార్గాలు జగన్ చేశారు గొట్టిపాటి రవికుమార్

జగన్ చేసిన అరాచకాల వల్ల రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నాశనమయిందని దుయ్యబట్టారు. అందుకే వైసీపీని 11 స్థానాలకు ప్రజలు పరిమితం చేశారని ఎద్దేవా చేశారు.

ముంబై హీరోయిన్ ను పోలీసు అధికారులతో వేధించారని గొట్టిపాటి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత శాంతిభద్రతలు గాడిలో పడ్డాయని చెప్పారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

చంద్రబాబు సీఎం అయిన మొదటి రోజు నుంచే రాష్ట్రాన్ని గాడిలో పెట్టే దిశగా పని చేస్తున్నారని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు ఒక్క రూపాయి కూడా పెంచలేదని గుర్తు చేశారు.

ఎంతో ముందుచూపుతో 20 ఏళ్ల క్రితమే ముఖ్యమంత్రి చంద్రబాబు టెక్నాలజీని అభివృద్ధి చేశారని తెలిపారు. విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. అన్ని రంగాల్లో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

### వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు..

చిరుత పులులను చంపుతున్న ఘటనలపై సమగ్రంగా విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. చిరుతపులి దాని గోళ్ల కోసం నాలుగు కాళ్లను విరిచేశారని ఆందోళన వ్యక్తం చేశారు. దాని దంతాలు కూడా తొలగించిన ఘటన అమానవీయమని పవన్ కళ్యాణ్ అన్నారు.

చిరుతల అనుమానాస్పద మరణాలపై పకడ్బందీగా విచారణ చేసి నేరస్తులను గుర్తించాలని అన్నారు. ఏపీవ్యాప్తంగా జరిగిన అన్ని వన్యప్రాణుల వేట ఘటనలపై సవివరమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వన్యప్రాణులను వేటాడటం, వాటి అవయవాలతో వ్యాపారాలు చేసేవారిని ఏ మాత్రం ఉపేక్షించవద్దని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ కోరారు.

## సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాల నివారణ మొదలగు అంశాలపై అవగాహన



**నంద్యాల క్రైం, అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** సబ్ డివిజన్ లోని గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి గడివేములలోని శ్రీ రాజరాజేశ్వర స్కూల్ నందు, నంద్యాల తాలూకా సబ్ ఇన్స్పెక్టర్ గంగయ్య యాదవ్ వెంకటేశ్వరాపురంలోని ఎస్.డి.ఆర్ స్కూల్ నందు పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా పోలీస్ యొక్క విధులు, అమరవీరుల యొక్క విశిష్టత, పోలీసు విధులలో ప్రజల సహకారం మొదలుగు విషయాల గురించి తెలియజేయడం జరిగింది. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణ,సైబర్ క్రైమ్ నేరగాళ్ల పట్ల,సైబర్ క్రైమ్ నేరాల పట్ల ,సైబర్‌స్టాకింగ్ నేరాల పట్ల అప్రమత్తంగా వుండాలనారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఒక వ్యక్తిని (లేదా) వ్యక్తుల సమూహాన్ని వేధించడానికి ఫోటోలు, వీడియోలు ఇతర అభ్యంతరకర సందేశాలను ఇ-మెయిల్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి ఇతర సోషల్ మీడియాల ద్వారా పంపడం, పంపిస్తామని బెదిరించడం వంటివి సైబర్‌స్టాకింగ్ నేరాల క్రిందికి వస్తాయన్నారు అది నేరంగా పరిగణించడం జరుగుతుందని, ఆన్‌లైన్ లో పరిచయమయ్యే స్నేహితులను నమ్మి మోసపోవద్దని, సైబర్ స్టాకింగ్ అనేది ముఖ్యంగా మహిళలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. చాలామంది మహిళలు వారి కీర్తి ప్రతిష్టలను, పరువును పోగొట్టుకుంటున్నారన్నారు. సోషల్ మీడియా ఖాతాలను యాక్సెస్ చేయడం ద్వారా ఆన్‌లైన్ కార్యకలాపాలు, వ్యక్తిగత సమాచారాన్ని నేరగాళ్లు తెలుసుకుంటున్నారన్నారు. జీపీఎస్, (లేదా) కొన్ని స్పైవేర్ లను ఉపయోగించి లొకేషన్ ను ట్రాక్ చేస్తున్నారన్నారు. సూచనలు పాటించాలన్నారు. సోషల్ మీడియాలో పరిచయమయ్యే ఆన్‌లైన్ స్నేహితులను నమ్మవద్దన్నారు. ఆన్‌లైన్ లో పరిచయమైన స్నేహితులు మీ ఫొటోలు, వ్యక్తిగత సమాచారం ఇవ్వవలసిందిగా డిమాండ్ చేసిన మీ ఫోటోలు/వీడియో లు ఇతర సమాచారం వారితో పంచుకోవద్దని తెలిపారు. వ్యక్తిగత సమాచారం / ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. ఏదైనా సైబర్ క్రైమ్ సమస్యలుంటే పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని పోలీసు అదికారులు తెలియజేశారు.

## పెచ్చులూడిన కళాశాల భవనం పైకప్పు... ఇద్దరికీ తీవ్రగాయాలు

**ఆళ్లగడ్డ అక్టోబర్ 22 రిపబ్లిక్ న్యూస్**
నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం భవనం పైకప్పు పెచ్చులూడి విద్యార్థినిపై పడ్డ సంఘటనలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న శ్వేత అనే విద్యార్థిని తీవ్రంగా గాయపడ్డారు. ఉదయం విద్యార్థులు స్టడీ అవర్లో ఉండగా భవనం పైకప్పు పెచ్చులూడి పడడంతో శ్వేత తీవ్రంగా గాయపడింది. విద్యార్థులు కళాశాల సిబ్బంది విద్యార్థినిని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.







## విద్యార్థులకు తీరని శాపం ..!

అలాగే గ్రామంలోని అంగన్వాడి సెంటర్ 1 వద్ద డ్రైనేజీ మురికి నీరు సెంటర్ ముందు ఆగడం వల్ల అంగన్వాడి సెంటర్ కు వచ్చే పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ నీరు అక్కడ ఆగడం వల్ల దోమలతో నరకయాతన చూస్తున్నారు. రోడ్డుపై కళ్ళకు కట్టినట్టు కనిపిస్తున్న వాటిని పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. రోడ్డుపై ఉన్న మురికిని తొలగించలేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో డ్రైనేజీ లోపం వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి అనారోగ్యాలకు గురి అవుతున్నారు. అంగన్వాడి సెంటర్ వద్ద చిన్న చిన్న పిల్లలు మధ్యాహ్న భోజనం చేసే పిల్లలు దోమలతో ఇబ్బందులకు గురవుతున్నారు. పక్కన మురికితో రోడ్డుపై డ్రైనేజీతో ఏర్పడింది. గ్రామాలలో అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను గుర్తించి వాటిని తొలగించే వారు లేరు. పేరుకు పెద్ద, ఊరు దిబ్బ అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. కలెక్టర్ నుంచి క్రింది సాయి ఉద్యోగుల వరకు ప్రతి ఒక్కరికి డ్రైనేజీ సమస్యల గురించి, ప్రతిరోజు మీటింగ్ ద్వారా తెలియజేస్తూ ఉన్న, వాటిని అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని, ప్రజలు అధికారులపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న చిన్న పిల్లలు అంగన్వాడి సెంటర్ కు మొదలుకొని, పై తరగతి వెళ్లే వరకు విద్యార్థులు నరకయాతన పడుతున్నారని, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యాభివృద్ధిలు నేర్పించాలి అనే సంకల్పంతో తల్లిదండ్రులు అంగన్వాడి సెంటర్ నుండి ప్రాథమిక పాఠశాల వరకు మంచి విద్య బోధనలు క్రమశిక్షణతో మెలగాలని తల్లిదండ్రులు ఆశిస్తున్నారు. గ్రామంలో ఉండే రోడ్డుపై ఉండే మురికి డ్రైనేజీ చూసి కూడా అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపై ఉన్న మురికి వెంటనే తొలగించి, పిల్లలు డెంగ్యూ , మలేరియా , టైఫాయిడ్ అనారోగ్యాల బారిన పడకుండా కాపాడాలని కోరారు. గ్రామంలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా చేయాలని తల్లిదం డ్రులు ఆశిస్తు న్నారు.

**శంకర్ గౌడ్ రుద్రవరం గ్రామం నివాసి:-**
అంగన్వాడి సెంటర్ కు వెళ్లి చిన్న చిన్న పిల్లలు నాన్న అవస్థలు పడుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పిల్లలు అనారోగ్యాలకు గురి కాకుండా ఎంతో జాగ్రత్తతో తల్లిదండ్రులు పిల్లలను చూసుకుంటున్నారు. అయితే అంగన్వాడి సెంటర్ కు పంపించాలంటే తల్లిదండ్రులు నోచుకో వడం లేదు. అంగన్వాడి సెంటర్ ముందు ఉండే మురికి నీరు వల్ల దోమలను చూసి పిల్లలు ఎక్కడ అనారోగ్యాలకు గురవుతారో అని సెంటర్ కు పంపించేందుకు ఆలోచిస్తున్నారు. కావున అధికారులు వీటిపై వెంటనే స్పందించి చిన్నచిన్న పిల్లలకు ఎలాంటి అంతరా యులు ఏర్పడ కుండా చూడాలని కోరుతు న్నాం.

**శ్రీనివాస గౌడ్ రుద్రవరం గ్రామం నివాసి:-**
గ్రామంలో ఉండే విద్యార్థులు చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నేషనల్ హైవే రహదారి నిర్మాణంలో స్కూలును కూల్చి వేశారు. కూల్చివేసిన స్కూలును మరల పునరారంభం చేయడానికి అధికారులు ఎందుకు చొరవ చూపడం లేదు అర్థం కావడం లేదు. చిన్నప్పటినుండే విద్యార్థులకు ఈ విధంగా కష్టం వాటిల్లింది. త్వరగా స్కూల్ నిర్మాణాలు చేపట్టి పిల్లలకు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండాచూడాలి. మూత్రశాలకు డోర్లు లేవు, విద్యార్థులు రోడ్డుపై వెళ్లే వాహనాల వల్ల వాహనాల సౌండ్ కు విద్యార్థులు చెప్పే విద్య బోధనలు వినిపించడం లేదు. అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు విద్యాబోధనలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అధికారులను కోరుతున్నాం

## ఇలాంటి వాళ్లు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడడం సిగ్గుచేటు: హోంమంత్రి అనిత

ఇప్పుడు మాట్లాడు తున్నారన్నారని వ్యంగ్యం ప్రదర్శించారు.

"2014-2019 మధ్య కాలంలో చంద్రబాబు శాంతిభద్రతలు, రక్షణ కోసం టెక్నాలజీని ఉపయోగించేలా పోలీస్ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారు. 2014-2019 మధ్య %జజుబీూ% లో డేటా అప్ లోడ్ చేయడంలో ఏపీ దేశంలోనే నెంబర్ వన్ గా ఉంది.

జన సమూహం ఎక్కువగా ఉండే చోట ఫింగర్ ప్రింట్స్ సిస్టం కిట్ తో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులని గుర్తించటం సులువయ్యేది. జగన్ వచ్చాక ఫింగర్ ప్రింట్స్ సిస్టం నిర్వహణ కోసం ఐదేళ్ల కాలానికి రూ.10 కోట్లు ఖర్చు పెట్టకుండా ఆ వ్యవస్థని మూలన పెట్టేశారు. అలాంటి వ్యక్తి ఈ రోజు శాంతి భద్రతల గురించి మాట్లాడటం సిగ్గు చేటు.

జగన్ రెడ్డి హయాంలో నడిరోడ్డు మీద హత్యలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు జరిగేవి. జగన్ రెడ్డి ఇంటికి కూత వేటు దూరంలో గంజాయి బ్యాచ్ అత్యాచారం చేస్తే ఒక్క మాట మాట్లాడలేదు. జగన్ రెడ్డి పాలనలో నివేదిక ప్రకారం మహిళలు, చిన్నారుల మీద 2,04,418 నేరాలు నమోదయ్యాయి. ఐదేళ్లపాటు జరిగిన నేరాలలో ఒక్క సంఘటనపై మాట్లాడని వ్యక్తి ఇప్పుడు శవ రాజకీయం కోసం ప్రాకులాడడానికి సిగ్గు పడాలన్నారు.

21 రోజుల్లో శిక్ష అంటూ చట్టబద్ధత లేని దిశా చట్టంతో హడావిడి చేసి 2018 లో టీడీపీ ప్రభుత్వం పెట్టిన 'ఫోర్త్ లయన్' యాప్ పేరు మర్చి దిశా యాప్ అని చెప్పి మగవాళ్లతో కూడా డౌన్ లోడ్ చేయించారు. దిశా యాప్ లేకపోవటం వల్లనే నేరాలు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. మరి మీ హయాంలో దిశా యాప్ ఉన్నప్పుడు అన్ని అఘాయిత్యాలు ఎలా జరిగాయి?

గత ఐదేళ్లుగా పోలీసులని నేరాల అదుపు చేయడం కోసం కాకుండా తెలుగుదేశం, జనసేన నాయకులని వేధించడం కోసం ఉపయోగించారు. జగన్ రెడ్డీ... మీ హయాంలో మీ నియోజకవర్గంలో నాగమ్మ, రమ్య, అనూష, శ్రీ లక్ష్మి ఇంత మందిపై అఘాయిత్యాలు జరిగినప్పుడు ఎందుకు పరామర్శించలేదు? ఇప్పుడు శవ రాజకీయం చేయడం కోసం కూటమి ప్రభుత్వంపై బురద జల్లడానికి పరామర్శలకు వెళు తున్నారా?

రమ్య హత్య జరిగినప్పుడు పరామర్శకు వెలుతుంటే లోకేశ్ ను, నన్నూ అడ్డుకుని ఇబ్బందులు పెట్టారు. బెంగళూరులో రెస్ట్ తీసుకుంటూ అప్పుడప్పుడు రాష్ట్రానికి విజిటింగ్ కు వచ్చే జగన్... చంద్రబాబు గురించి, లోకేశ్ గురించి, పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడటం సిగ్గు చేటు!" అంటూ అనిత ధ్వజమెత్తారు.

## కడప కలెక్టర్ శివశంకర్‌కి సుప్రీంకోర్టులో చుక్కెదురు

శివశంకర్ పిటిషన్‌పై జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ ఎస్వీఎన్ బట్టి ధర్మాసనం విచారణ జరిపింది. వాదనల అనంతరం శివశంకర్ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. క్యాట్, హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోబోమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేడర్ డివిజన్ చేస్తూ డీఓపీటీ ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవాలని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.

**ఏపీలోనే కొనసాగించాలి..**

కాగా ... తమను ఆంధ్రప్రదేశ్‌లోనే కొనసాగించాలని, ఇక్కడే విధులు నిర్వహిస్తామని ముగ్గురు ఐఏఎస్ అధికారులు సీఎం చంద్రబాబుకు విన్నవించారు. తెలంగాణలో రిపోర్టు చేయాలని కేంద్ర సిబ్బంది, శిక్షణ విభాగం (డీవోపీటీ) ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో ఆరోగ్య శాఖ కమిషనర్ సీహెచ్ హరికిరణ్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కె.సృజన, కడప జిల్లా కలెక్టర్ తోలేటి శివశంకర్ గతంలో ముఖ్యమంత్రిని కలిసి సమస్యను విన్నవించారు. తమ సొంత రాష్ట్రం ఆంధ్రప్రదేశేనని.. పోస్టింగ్ తీసుకునే సమయంలో తాత్కాలిక అడ్రస్ కింద హైదరాబాద్ చిరునామాలు ఇచ్చామని అన్నారు.

కేవలం అడ్రస్‌లో మార్పు వల్ల తమను తెలంగాణకు కేటాయించారని తెలిపారు. స్థానికత కింద తమను ఇక్కడే కొనసాగించేలా చూడాలని కోరారు. వారి అభ్యర్థనపై సీఎం సానుకూలంగా స్పందించారు. డీవోపీటీ అధికారులతో మాట్లాడతానని, కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ అంశం గురించి తనకు ముందే ఎందుకు చెప్పలేదని చంద్రబాబు కలెక్టర్లను ప్రశ్నించినట్లు తెలిసింది. చెప్పిఉంటే కేంద్రంతో ఎప్పుడో మాట్లాడి ఉండేవాడినని అన్నట్లు సమాచారం. కాగా.. తెలంగాణలో రిపోర్టు చేయాలన్న డీవోపీటీ ఆదేశాలపై సుప్రీంకోర్టుకు కడప జిల్లా కలెక్టర్ తోలేటి శివశంకర్ వెళ్లిన విషయం తెలిసిందే.

## ప్రజా దర్బార్ కార్యక్రమంలో వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే..



**ఆళ్లగడ్డ అక్టోబర్ 22 రిపబ్లిక్ న్యూస్** మండల కేంద్రమైన రుద్రవరంలో మంగళవారం సాయంత్రం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజలు ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డులను ఇప్పించాలని ఎమ్మెల్యేకు అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో సమస్యలు పడ్డారని వివరించారు.



## అంబేద్కర్ విగ్రహ స్థానం మార్పుకు గుర్తించిన స్థలాలను పరిశీలిస్తాం. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 22, రిపబ్లిక్ న్యూస్ ::**
నంద్యాల పట్టణం బొమ్మలసత్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఉన్న స్థలం నుంచి మార్పుకు గుర్తించిన ప్రదేశాలను పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో అంబేద్కర్ విగ్రహ స్థానం మార్పు స్థలాలపై సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. డిఆర్ఓ ఏ పద్మజ, ఆర్డిఓ మల్లికార్జున్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల పట్టణం బొమ్మలసత్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఉన్న స్థలం నుంచి మార్పుకు గుర్తించిన స్థానిక చిన్న చెరువు, మున్సిపల్ టౌన్ హాల్ ప్రదేశాలను పరిశీలిస్తామన్నారు. వివిధ సంఘాలు ఇచ్చిన ప్రతిపాదనలను కూడ పరిగణలోకి తీసుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.



# 200 ఎకరాలకు పైగా ఎస్ఆర్బిసి కెనాల్ వెంట బీడుభూమి

### భూ రీ సర్వే సమస్యలపై 38 దరఖాస్తులు
### 15 రోజుల్లోగా భూ సమస్యలపై పరిష్కారం-తాసిల్దార్





**పాణ్యం (రిపబ్లిక్ న్యూస్):** గతంలో జరిగిన భూరి సర్వే సమస్యలపై గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ఆలమూరు గ్రామంలో భూ సర్వే సమస్యలపై జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు నిర్వహించిన గ్రామసభలో 38 దరఖాస్తులు వచ్చాయన్నారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ గతంలో జరిగిన రీ సర్వే భూ సమస్యల పరిష్కారానికి 15 రోజుల్లో గా చక్కని పరిష్కార మార్గం అధికారులు చూపుతారు అన్నారు. యాదృచ్ఛికంగా సాగుభూమి విస్తీర్ణం గతంలో ఉన్న పాస్ బుక్ లోని విస్తీర్ణం ఎంతో కొంత తేడా ఉంటుంది తప్ప మరే ఇతర ఇబ్బంది ఉండదని తాసిల్దార్ తెలిపారు. గ్రామంలోని ఎస్సార్ బీసీ కాలువ వెంట ఉన్న సుమారు 250 కి పైగా ఎకరాల భూమి పిచ్చి మొక్కలతో విపరీతమైనటువంటి నీటి ప్రవాహంతో బీడు భూమిగా మారిందని రైతులు తాసిల్దారు ముందు వాపోయారు. సంబంధిత ఎస్ఆర్బిసి అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి ఎస్ఆర్బిసి కెనాల్ వెంట ఉధృతంగా ప్రవహిస్తున్నటువంటి వృధా నీటిని అరికట్టేందుకు చక్కని పరిష్కార మార్గాన్ని ఆలోచించడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు.త్వరలో సాగునీటి సంఘం ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఇప్పటికే అన్ని గ్రామాల్లోని గ్రామ విఆర్వోల ద్వారా ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్నామని పది రోజుల్లోగా ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేసుకోవాలని కొత్తగా ఓటర్లను నమోదు చేసుకునే వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శివశంకర్ రెడ్డి, ఆర్ ఐ రాము, మండల సర్వేయర్ నాగరాజు, సర్పంచ్ మనోహర్ ,టిడిపి నాయకులు మాజీ ఎంపీటీసీ గోవిందరెడ్డి, వీఆర్వో పద్మావతి, గ్రామ సర్వేయర్ నాగరాజు కందికాయ పల్లె గ్రామ సర్వేయర్ మౌనిక,రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మహిళపై వేధింపులకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తే లేదు

### ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీ ప్రతి కార్యాలయంలో ఏర్పడాలి
### జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య



**కర్నూలు, అక్టోబరు, 22( రిపబ్లిక్ న్యూస్):**: మహిళలపై వేధింపులకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తే లేదని అందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు.

మంగళవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో మహిళలు పని చేసే చోట వారిపై జరిగే లైంగిక వేధింపులు, హింస, వివక్ష, వ్యతిరేకత నిర్మూలనపై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి వెంకటలక్ష్మి, లైంగిక వేధింపులు కమిటీ ఛైర్మన్ డాక్టర్ మాధవి శ్యామల, న్యాయవాది నాగలక్ష్మి, జిల్లా స్థాయి మహిళా అధికారులు, దిశా వన్ స్టాప్ పోలీస్ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, పొదుపు సంఘం మహిళలు తదతరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విశాఖ కేసు మార్గనిర్దేశాల ప్రకారం పని ప్రదేశాల్లో మహిళలపై జరిగే వేధింపుల నివారణకు కమిటీలు ఏర్పాటు కావడం జరిగిందని సదరు కమిటీలు పని ప్రదేశాల్లో మహిళలపై జరిగే వేధింపులపై పోరాడేవని, 2013వ సంవత్సరం తరువాత వచ్చిన చట్టాలను ఇంకా బలోపేతం చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రతి ప్రభుత్వ/ప్రైవేటు కార్యాలయాల్లో పది మందికి మించి ఉంటే ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీనివల్ల తప్పు చేయాలనే ఆలోచన వచ్చిన కూడా నిలువరించే అవకాశం ఉంటుందన్నారు. ఒకవేళ సదరు కమిటీ దాటి వచ్చిన కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం తప్పనిసరిని ఎవ్వరినీ ఉపేక్షించే అవకాశం లేదని తద్వారా ఉద్యోగానికి కూడా ముప్పు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. సాటి ఉద్యోగుల పట్ల అనుచితంగా వ్యవహరించకూడన్నారు. ముఖ్యంగా పిలల్లి పెంచే సమయం నుంచి వారి ఆలోచన విధానాన్ని గమనిస్తే ఎటువంటి తప్పులు చేసిన ఖండించాలన్నారు. మనం ఇంట్లో ఎంతసేపు ఉంటామో అంతే సమయం కార్యాలయాల్లో ఉంటామని అందరు సిబ్బంది కుటుంబ సభ్యులుగా ఒకరికొకరు సహకరించుకోవాలన్నారు. అదే విధంగా తోటి సిబ్బందిపై తప్పుడు ఆరోపణలు చేయకూడదని తద్వారా నిజంగా జరిగిన అంశాలు బయటకు వచ్చే అవకాశం ఉండన్నారు. పాఠశాల, కళాశాలలో కూడా పిల్లలకు, విద్యార్థిని, విద్యార్థులకు పోష్ యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై కూడా వారికి అవగాహన కల్పించాలన్నారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ స్త్రీ లేనిదే మనకు మనుగడ లేదన్నారు. ఎప్పుడైతే మహిళా అర్ధరాత్రి బయటికి వెళ్లి ఇంటికి స్వేచ్ఛగా తిరిగి వస్తుందో అప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్య వచ్చినట్లు అని జాతిపిత మహాత్మాగాంధీ గారు చెప్పిన మాటలను గుర్తు చేశారు. ఆర్టికల్స్ 14, 15, 19, 21 ఆధారంగా పోష్ యాక్ట్ ను తయారు చేయడం జరిగిందన్నారు. మహిళాపై ఎటువంటి వేధింపులు జరిగిన పాత కేసులను కూడా కమిటీ తీసుకొని పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. ఫిర్యాదు తీసుకున్న ఏడు రోజుల్లో నోటీసు ఇచ్చి సెక్షన్ 10 ప్రకారం విచారణకు ముందు ఇద్దరినీ కూర్చోబెట్టి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూడడం జరుగుతుందన్నారు. విచారణ సమయంలో కమిటీ సభ్యులు పరిహారం వైపు మొగ్గు చూపకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సిపిసి ప్రకారం విచారణ అధికారికి సివిల్ న్యాయస్థానం తరహాలో సమ్మన్ చేసే అవకాశం ఉంటుందని వారి విచారణ అనంతరం విచారణ రిపోర్టును సంబంధిత అధికారులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒకవేళ ఫిర్యాదు చేసిన తర్వాత కూడా వేధింపులు ఎక్కువ శాతం ఉన్నట్లయితే కమిటీకి క్రిమినల్ కేసులు బుక్ చేసే అవకాశం ఉంటుందన్నారు. ఇరు సభ్యులను కూడా 60రోజుల్లో విచారించి పది రోజుల్లో రిపోర్టు అందజేయాలని విచారణ ప్రక్రియపై అందరికీ అవగాహన కల్పించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రాణిస్తున్నారని న్యాయ విభాగంలో కూడా సుమారుగా 52 మంది మహిళా న్యాయమూర్తులు రావడం ఇందుకు నిదర్శనం అని అన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో మహిళలు భయపడే అవకాశం లేదని న్యాయ సేవాధికర సంస్థ ఆధ్వర్యంలో అందుకు సహాయ సహకారాలు అందిస్తామని ఏ శాఖలో సమస్య వచ్చిన సివిల్, క్రిమినల్ కేసులను టోల్ ఫ్రీ నెంబర్ 1500 కు ఫిర్యాదు చేసినట్లయితే అందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చేయూత ఇవ్వడం జరుగుతుందని, మండల స్థాయిలో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాలు ఉన్నాయని వారికి అవసరమైన న్యాయ సేవలను సద్వినియోగం చేసుకొని ఏ సమస్య వచ్చిన ధైర్యంగా ఎద్దుర్కోవాలన్నారు.



అంతకుముందు డాక్టర్ మాధవి శ్యామల, ప్రేమ, నాగలక్ష్మి, పోష్ యాక్ట్ అమలు, చట్టాలపై కార్యక్రమానికి హాజరైన మహిళా ఉద్యోగులకు అవగాహన కల్పించారు.

అనంతరం జాయింట్ కలెక్టర్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పని ప్రదేశాల్లో మహిళలపై జరిగే లైంగిక, హింస వేధింపుల నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.కార్యక్రమంలో లైంగిక వేధింపులు కమిటీ సభ్యులు, మహిళా ఉద్యోగులు, ఐసిడిఎస్ సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 20వ వార్డులో రోడ్లను మరమ్మత్తులు చేయాలి




**కర్నూల్ అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని 20వ వార్డు నందలి వాసవి నగర్. శ్రీనివాస్ నగర్. విఎల్ విలాస్ రమ్య నగర్ బి టి నగర్ అంబేద్కర్ కాలనీ తదితర కాలనీ నందు అధిక వర్షాల దెబ్బతిన్న సిసి రోడ్లు డ్రైనేజీ తక్షణమే మరమ్మతులు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో మంగళవారం కాలనీలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునియప్ప మాట్లాడుతూ ఈ సంవత్సరం నగరంలోని అధిక వర్షాల వల్ల సిసి రోడ్లు డ్రైనేజీ నగర శివారులోని కాలనీలో అధికంగా దెబ్బతినడం జరిగిందని. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి వాటికి మరమ్మతులు చేపట్టాలని వారన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమం చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ సహాయ కార్యదర్శులు సి మహేష్ డి శ్రీనివాసరావు నగర పార్టీ కార్యవర్గ సభ్యులు కార్యవర్గ సభ్యులు గిడ్డమ్మ వి నాగరాజు బీసన్న అన్వర్ నగర నాయకులు వెంకటేశ్వరమ్మ ఆశ బేగం శివ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## శరీన్ నగర్ వార్డు లలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు కృషి చేయాలి సిపిఎం



**కర్నూల్ అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్):** శరీన్ నగర్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని సిపిఎం పార్టీ నాయకులు కోరారు ఈరోజు శరీన్ నగర్ సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కల్లూరు సూర్యనారాయణ భవన్ నందు ఎం నాగేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం నగేష్ పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ సాయి బాబా కె సుధాకరప్ప నగర కమిటీ సభ్యులు జి ఏసు హాజరయ్యారు. ఈ సందర్భంగా శరీన్ నగర్ వార్డులలో ఉన్న సమస్యలపై చర్చించారు ఈ ప్రాంతం చాలా వెనుకబడిందని ఆ ప్రాంతంలో అనేక సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారని ఈ ప్రాంతంలో భవన నిర్మాణ కార్మికులు మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉన్నారని వీరంతా అనేక సమస్యల్ని ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారానికి సిపిఎం నిరంతరం కృషి చేయాలని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పలు అంశాలపై కార్యకర్తలు నాయకుల దృష్టికి తెచ్చారు శరీన్ నగర్ లోని బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ విగ్రహం రోడ్డు గంగావతి నగర్ లో కొత్త గా నిర్మించిన రైతు బజార్ కు వెళ్లడానికి వీలుగా హంద్రీ నదిలో కాజ్వే బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని, 29 వార్డులో పెండింగ్లో ఉన్న రోడ్లు కల్వర్టు లను పూర్తిచేయాలని, 30 వార్డులో పెండింగ్లో ఉన్న కాలువలను పూర్తి చేయాలని షరీఫ్ నగర్ లో ఉన్న పార్కులను అభివృద్ధి చేయాలని, 28 29, 30, 31 4 వార్డుల పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని, కార్యకర్తలు తీర్మానం చేయడం జరిగింది ఈ సమస్యలపై అధికారులు స్పందించి పరిష్కరించాలని కోరారు రాబోయే కాలంలో సమస్యల పరిష్కారం పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు అనంతరం నూతన కార్యదర్శిగా ఎం నాగేష్ ను ఎన్నుకోవడం జరిగింది సమావేశం జి ఏసు, ఎంకే గోకారి, పి గిడ్డయ్య, సి వెంకటేశ్వర్లు, సి రామకృష్ణ, జి మౌలాలి, ఎన్ దేవదాసు బి లక్ష్మీదేవి హాజరయ్యారు

## నంద్యాల త్యాగరాజ స్వామి దేవస్థానం నందు ధన్వంతరి స్వామి జయంతి వేడుకలు.

### ఆలయ చైర్మన్ ఊడు మల్పురం మల్లుగాళ్ల సుబ్బరాయుడు.

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 22, రిపబ్లిక్ న్యూస్ ::** స్థానిక నంద్యాల పట్టణంలో స్టేట్ బ్యాంక్ కాలనీ లోని త్యాగరాజ నగర్ నందు శ్రీశ్రీ శ్రీ సీతారాను లక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానం నందు నాయిబ్రాహ్మణ కులదైవమైన వైద్యనారాయణ శ్రీ భగవాన్ ధన్వంతరి స్వామి జయంతి తేది 29-10-2024వ తేది మంగళవారం జరుపుటకు బ్రాహ్మణోత్తములచే నిర్ణయించడమైనది. వచ్చేవారం 29 ఏది మంగళవారం ఉ 8-00 గం. నుండి ధన్వంతరి స్వామి అభిషేకము, హోమము తదితర పూజా కార్యక్రమములు జరుపబడును అని ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మల్లు గాళ్ళ సుబ్బరాయుడు మంగళవారం తెలిపారు. ఆయుర్వేద వైద్యులకు, వాయిద్యకారులకు, పెద్దలకు సన్మాన కార్యక్రమం నిర్వహించబడునన్నారు. కావున భక్తులందరు, బంధుమిత్రులు అందరూ సదరు కార్యక్రమము యందు పాల్గొని జయప్రదం చేసి తీర్థ ప్రసాదములు గైకొని ధన్వంతరి స్వామి భగవంతుని కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

## సాంఘిక సంక్షేమ వెనుకబడిన తరగతి, షెడ్యూల్ కులం, గిరిజన హాస్టళ్లు తనిఖీ నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి



**కర్నూల్ అక్టోబర్ 22 ( రిపబ్లిక్ న్యూస్):** మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి రావు , ఇంచార్జి జిల్లా బి.సి. సంక్షేమ ,సాధికారత అధికారి

వెంకటలక్ష్మమ్మ కర్నూలు నందు గల సాంఘిక సంక్షేమ వెనుకబడిన తరగతి, షెడ్యూల్ కులం, గిరిజన బాల బాలికల వసతి గృహం లను (జాయింట్ కలెక్టర్ దగ్గర, బంగ్లా, బి.క్యాంప్, డాక్టర్స్ కాలనీ దగ్గర, ఎఫ్ సి ఐ కాలనీ దగ్గర మొదలగునవి) ఆకస్మిక తనిఖీ నిర్వహించినారు. ఈ సంక్షేమ హాస్టలును సందర్శించి ఆ హాస్టలులోని సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించారు. అలాగే వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకొన్నారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించారు. ఏవైనా లోపాలు ఉంటే వాటి మీద అవసరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొనివేళతాము అని తేలేయజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొనారు.

## చేతి వృత్తిదారులకు 50 శాతం సబ్సిడీతో రుణాలు ఇవ్వాలి.

### 50 సంవత్సరాలు నిండిన చేతివృత్తి దారులకు పేదల పథకాన్ని అమలు చేయాలి.

**నంద్యాల, అక్టోబర్ 22, రిపబ్లిక్ న్యూస్ ::**

రాష్ట్ర జనాభాల 30 శాతం ఉన్న చేతి వృత్తిదారులకు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఐదు లక్షల రూపాయలు తగ్గకుండా 50 శాతం సబ్సిడీతో సొంత పూచికత్తుపై రుణాలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన చేతివృత్తి దారులకు పేదల పెన్షన్ పథకంద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తుదారులకు రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించి ఉప ప్రణాళిక ద్వారా నిధులు ఖర్చు చేయాలని డిమాండ్ తో ఆంధ్ర ప్రదేశ్ చేతివృత్తిదారుల సమాఖ్య నంద్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా బీసీ సహకార కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం సూపర్డెంట్. గోవర్ధన్ గారికి డిమాండ్స్ కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ చేతివృత్తుదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రామ్మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మోహన్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా సమితి సభ్యులు కే రంగస్వామి, కే. రాఘవేంద్ర, బాల నరసింహులు తెలిపారు.

ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర జనాభాలో 30 శాతం ఉన్న 28 రకాల పైగా ప్రజలు ఎంతో నైపుణ్యంతో సమాజానికి తమ చేతి వృత్తుల తో పనులు చేసుకుంటూ జీవితం గడుపుతున్నారని సేవల అందిస్తున్నప్పటికీ ఆర్థికంగా అని ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు.

వైయస్సార్ పి ప్రభుత్వంలో చేతి వృత్తి పనులకు తగిన సహాయం చేస్తామని గొప్పలు చెబుతూ 56 కార్పొరేషన్ చైర్మన్ లను నియమించి ఒక్క రూపాయి కూడా చేతివృత్తులు దారులకు నిధులు కేటాయించకపోవడం దారుణమని అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ వాగ్దానంతో పేదలను చేతి వృత్తిదారులకు ఆదుకుంటామని నాలునెలలు గడుస్తున్నప్పటికీ ఏమాత్రం కార్యాచరణ అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వము చేతి వృత్తుదారుల ఆదుకునేందుకు పై డిమాండ్లను అమలు చేయాలని లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తుదారుల సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్మించేందుకు సన్నద్ధమవుతున్నామని పై నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా నాయకులు ఎం వెంకటేశ్వర్లు, పి. నాగరాజు, ఎం బాలకృష్ణ ఎం. శ్రీకాంత్, పి రంగస్వామి, ఎం. వెంకటేశ్వర్లు, ఎం. సుబ్బరాయుడు, బి. పవన్ కుమార్, నరసింహం, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.




## బాచేపల్లి గ్రామంలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.



**ఆళ్లగడ్డ, అక్టోబర్ 22, రిపబ్లిక్ న్యూస్ ::** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆళ్ళగడ్డ మండలం, బాచేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ప్రముఖ అవధాని, ఉపాద్యాయులు కవిరాజు గంగుల నాగరాజుచే ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం రోజు గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్లాల రఘునాథ శర్మ, సర్పంచ్ నాగేంద్ర, ధర్మ ప్రచార మండలి సభ్యులు టి.వి.వీరాంజనేయ రావు, కశెట్టి నాగిరెడ్డి, రాటాల శ్రీనివాసులు, బద్రివరసయ్యగారి పాములేటి, రాటాల లక్ష్మీ నారాయణ, పాపగారి నం ్సింహారావు, భద్రి నరసింహుడు, తెలుగు లింగమయ్య, శీలం హరినాథ రెడ్డి, శీలం రామేశ్వర రెడ్డి, గొల్ల శ్రీరాములు, కల్లూరి తిరిపేలు, గుండా నరసింహయ్య , తోటంశెట్టి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## పగిడ్యాల మండలంలోని లక్ష్మాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో పిల్లలతో పనులు చేయుస్తున్న ఉపాధ్యాయులను, వెంటనే సస్పెండ్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న

**పగిడ్యాల, సెప్టెంబర్ 22, రిపబ్లిక్ న్యూస్ ::** పగిడ్యాల మండలంలోని, లక్ష్మాపురం గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులతో పనులు చేపిస్తున్న ఉపాధ్యాయులు. ఇది చట్టరిత్యా నేరమని వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న విద్యాధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భముగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కె.అంకన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు బేటి పడావో -బేటి బచావో, ఆడపిల్లల చదువు-ఇంటికి వెలుగు, ఇంటికి దీపం-ఇల్లాలు చదువు అనే నినాదాలతో కోట్లు ఖర్చు పెడుతుంటే, అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో ఆడ పిల్లలతో ఉపాధ్యాయులు పని చేయించడం ఏమిటని ప్రశ్నించారు. 14 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలతో బడిలో గాని, బయట గాని ఎటువంటి పనులు చేయించకూడదని, చట్టాలు చెబుతున్నాయి. కానీ వీరికి నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తిస్తున్నారు. విద్యాబుద్ధులు నేర్పించవలసిన ఉపాధ్యాయులే పిల్లలతో పనులు చేయించడం, బయట పొలాలలో, వ్యాపార సంస్థలలో, కర్మాగారాలలో ఏదేచ్ఛగా పనులు చేయిస్తూ, బాల కార్మికులుగా మారుస్తుంటే మండల విద్యాధికారులు, జిల్లా, రాష్ట్ర ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడము ఏమిటని అన్నారు. పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలని చట్టాలు చెబుతున్నాయని, 14 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలతో పనులు చేస్తే అటువంటి వారికి 20 వేల రూపాయల జరిమానా, మూడు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు. అంతేకాకుండా బాలల హక్కుల సంస్థలు కూడా ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాయన్నారు. ఈ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో ఆవరణంలో ఇలా పిచ్చి మొక్కలు, గడ్డి పికిస్తుంటే మాల మహా నాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న సందర్శించినప్పుడు, ఈ సంఘటన నా కళ్లారా చూసాను కాబట్టి ఈ పసి పిల్లలతో గడ్డి పికిస్తుంటే నా గుండె తరుక్కుపోయిందని, ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇలాంటి వారిపై జిల్లా అధికారులు, కఠిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను అన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతము కాకుండా ప్రభుత్వం బాల కార్మిక చట్టాల ప్రకారము కఠిన చర్యలు తీసుకోవాలని మాల మహా నాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న డిమాండ్ చేశారు.



## పారిశ్రామిక కేంద్రంగా పరుగులు పెడుతున్న ఓర్వకల్లు...

### డ్రోన్ హబ్ కోసం 300 ఎకరాలు కేటాయింపు

**కర్నూల్ అక్టోబర్ 22 ( రిపబ్లిక్ న్యూస్):** టిడిపి అధికారంలోకి రాగానే ఉమ్మడి కర్నూలు జిల్లాలో పారిశ్రామిక హక్కుగా ఉన్న ఓర్వకల్లులో మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారనీ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఓర్వకల్లు హబ్ కు పరిశ్రమలు వస్తున్న నేపథ్యంలో తాజాగా మంగళవారం అమరావతిలో జరిగిన డ్రోన్ సమ్మిట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్రోన్ హబ్ కోసం 300 ఎకరాలు కేటాయిస్తున్నామని తెలిపారు. 2014 -2019 మధ్య కాలం లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా లోనీ ఓర్వకల్లు ను



పరిశ్రమల కేంద్రంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు . ఈ నేపథ్యంలో ఇప్పటికి ఇస్మత్ స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు కాగా... ఉర్దూ యూనివర్సిటీ కి శంకుస్థాపన చేశారు. అలాగే ఎయిర్పోర్టు ప్రారంభమై విమానాలు రాకపోకలు సాగుతున్నాయి. ఆ తర్వాత వైసిపి హయాంలో ఓర్వకల్లు అభివృద్ధి కోసం అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టించుకున్న దాఖల లేవు దీంతో గత టిడిపి హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు అన్ని కూడా బోసిపోయాయి. మళ్లీ టిడిపి అధికారంలోకి రాగానే ఎక్కడైతే అభివృద్ధి పనులు అగాయో అక్కడే జీవం పోశారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.... ఓర్వకల్లులో పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ముందుకెళు _న్నారు. ఓర్వకల్లు హబ్ లో ప్రభుత్వ భూములు అనేక ఎకరాలు ఉన్నాయి ఈ నేపథ్యంలోనే ఇటు హైదరాబాద్ కు అటు బెంగళూరుకు కర్నూలు జిల్లా కేంద్రంగా ఉంటుందని భావించారు . దీంతో ఇక్కడికి పరిశ్రమలు రావడానికి కూడా సుముఖంగా ఉన్నట్టు తెలుస్తుంది. ఇప్పుడు తాజాగా డ్రోన్ సమ్మిట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్రోన్ పరిశ్రమల ఏర్పాటు కోసం మూడు వందల ఎకరాలు కేటాయిస్తున్నామని తెలిపారు దీంతో ఓర్వకల్లులో పరిశ్రమలు వస్తే స్థానికంగా ఉండే యువకులకు ఉద్యోగాలు కలిగే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ కర్నూలు జిల్లా వాసి కావడంతో ఇక్కడికి పరిశ్రమలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని హర్షం వ్యక్తం చేస్తున్నాను. టిడిపి హయాంలోనే ఓర్వకల్లు హబ్ పరిశ్రమల కేంద్రంగా మారుతుందని నమ్మకం వచ్చిందనీ హర్షం వ్యక్తం చేశారు

## పాములపాడు మండలంలోని,బానుముక్కల, బానకచెర్ల గ్రామాలలో నేరాల నియంత్రణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించిన ఆత్మకూరు రూరల్ సీఐ-ఎం. సురేష్ కుమార్ రెడ్డి



**పాములపాడు అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్):-** పాములపాడు మండలంలోని, భానుముక్కల, బానకచర్ల గ్రామాలలో పాములపాడు ఎస్సై- కె.సురేష్ బాబు ఆధ్వర్యంలో నేరాల నియంత్రణకు ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై నిర్వహించిన గ్రామసభకు ముఖ్యఅతిథిగా ఆత్మకూరు రూరల్ సిఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా నేరాల నియంత్రణపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆత్మకూరు రూరల్ సీఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై-కె.సురేష్ బాబు తో కలిసి అవగాహన సదస్సులో

, గ్రామస్థులతో మాట్లాడుతూ చిన్న చిన్న విషయాలకు గొడవపడరాదని, భూతగాదాలు, అస్థిపంపకాలు, అక్రమసంబంధాలు గొడవలకు దారితీస్తున్నాయని, వీటి జోలికి పోకుండా మంచి ప్రవర్తనతో బతకాలన్నారు.

మీకు ఏదైనా సమస్య ఉన్న సంబంధిత అధికారులకు సమస్యను తెలియజేసి పరిష్కరించుకోవాలని కోరారు.

పిల్లలు సెల్ ఫోన్ వాడకం ఎక్కువైందని, తల్లిదండ్రులు వీరిని కనిపెట్టుకోవాలని, ఏదైనా ఆన్లైన్ క్లాస్, ఇతర అవసరాలకు, ఎవరితోనైనా మాట్లాడలన్న మీ సమక్షంలోనే పిల్లలు సెల్ ఫోన్ వాడాలని, ప్రత్యేకంగా రూంలో, ఇతర ప్రదేశాలలో ఎట్టి పరిస్థితుల్లో వాడకుండా జాగ్రత్త వహించాలన్నారు.

పిల్లలు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలని, మంచి విద్యాబుద్ధులు నేర్పించి, మంచి పద్ధతులు పిల్లలకు నేర్పించాలని కోరారు.

ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ లోన్ ల వలన నష్టపోతున్నారని, ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, వీటికి దూరంగా ఉండాలన్నారు.

బాల్య వివాహాలు చేయడం వలన పిల్లల బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని, ఇవి చట్టరీత్యా నిరమన్నారు.

రోడ్డు భద్రతకు సంబంధించి పంచసూత్రాలు ఏ. హెల్మెట్ ధరించాలి, బి. సీట్ బెల్ట్ ధరించాలి, సి.ఓవర్ లోడ్ ఆటోల్లో ప్రయాణించకూడదు, డి.డ్రంకెన్ డ్రైవ్(మత్తు పానీయాలు సేవించి) వాహనాలు నడపరాదని, ఈ.సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని అన్నారు.



ఆత్మహత్యలు చేసుకోని అటువైవు, ఇటువైపు కుటుంబాలకు తీరని లోటు కలిగించరాదని, బ్రతికి సాధించాలని కోరుకుంటున్నాము అన్నారు.

సైబర్ క్రైమ్ రకరకాలుగా జరుగుచున్నవి. ఇటీవల కాలంలో మేము పోలీసు అధికారులం మీ మీద కేసు వున్నదని, అందుకు సంబంధించి మీ డీటెయిల్స్ తీసుకొని మీకు క్రైమ్ కు సంబంధించి ఫేక్ రిపోర్ట్స్ పంపిస్తున్నారని, వాటిని నమ్మవద్దని, మాకు తెలియజేయాలని చెప్పడం జరిగింది. కొత్త చట్టాలు కఠినంగా ఉన్నాయని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడవద్దని అన్నారు.

గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుళ్లు రసూల్, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## మహా పూర్ణాహుతి... కుంభహారతితో ముగిసిన అహోబిలేసుని పవిత్రోత్సవాలు

**ఆళ్లగడ్డ అక్టోబర్ 22 రిపబ్లిక్ న్యూస్** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పవిత్రోత్సవాలు మంగళవారం తెల్లవారుజామున పూర్ణాహుతి కార్యక్రమంతో ఘనంగా ముగిసాయి. శ్రీ స్వామివారి నిత్య పూజలలో తెలిసి తెలియక చేసిన అపచారాలను పరిహారం చేసేందుకు ప్రతి ఏటా శ్రీ స్వామివారి సన్నిధిలో పవిత్రోత్సవాలను వేద పండితులు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా నేటి తెల్లవారుజామున

ప్రాయశ్చిత్త హెూమాలు, చతుస్థానార్చన,హెూమం మహా పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. అనంతరం శ్రీవారికి

శాత్తుముర్రై గోష్టి కార్యక్రమాలను

అవభృత స్నానం నిర్వహించారు. ఈ క్రతువు ముగిసిన వెంటనే ఈ ప్రహ్లాద వరద స్వామి వారి విగ్రహాన్ని యాగశాల నుండి గర్భాలయానికి తీసుకొని వచ్చారు. కుంభ ప్రోక్షణం, కుంభహారతి కార్యక్రమాలను కూడా నిర్వహించారు.



## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి కి 05 రోజులు జైలు శిక్ష

### నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా

**నంద్యాల క్రైం, అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని శ్రీనివాస నగర్ వద్ద నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా వారి సిబ్బందిచే డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ చేయచుండగా మద్యం సేవించి ఉండి రోడ్డుపైన వాహనాలు నడుపుతూ పట్టు పడిన సదరు వ్యక్తులను విచారించి స్వాధీనంలోనికి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టు నందు చార్జి షీట్ దాఖలు చేశారు. మంగళవారం గౌరవ నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రామభూపాల్ రెడ్డి ముందు హాజరుపరచగా సదరు గౌరవ జడ్జి, ముద్దాయికి 05 రోజులు జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.


## 15 రోజుల్లోగా భూ సమస్యల పరిష్కారం - తహసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్

### గ్రామ సభలో 83 వినతుల వెల్లువ



**బండి ఆత్మకూరు,అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):-** గతంలో జరిగిన భూముల రీ సర్వేలో తలెత్తిన భూ సమస్యలకు 15 రోజుల్లోగా పరిష్కారం చూపుతామని తహసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రీ సర్వే జరిగిన గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి రైతుల నుంచి నేరుగా వినతులు స్వీకరిస్తున్నామని తహసిల్దార్ తెలిపారు.ఇందులో భాగంగా మంగళవారం మండల పరిధిలోని భోజనం గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా భూ సమస్యలు తలెత్తిన మాట వాస్తవమేనన్నారు. ఇందుకోసమే ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించి రైతుల నుంచి నేరుగా వినతులు స్వీకరిస్తున్నామని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ముఖ్యంగా గత భూ రికార్డులు ప్రస్తుత రీ సర్వే రికార్డులకు కొన్ని వ్యత్యాసాలు ఉన్నాయన్నారు. దీంతో రైతులు లోన్లు తీసుకునేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు.అలాగే ఎల్ పి ఎం నెంబర్ల ద్వారా ఎక్కువమంది రైతులు ఒకే నెంబర్లో ఉండడం వల్ల రిజిస్ట్రేషన్ సమస్య తలెత్తుతుందన్నారు.ఇలాంటి సమస్యలు పరిష్కారం చూపేందుకే గ్రామసభ నిర్వహించడం జరిగిందని తహసిల్దార్ వివరించారు.15 రోజులపాటు వినతులు స్వీకరించి ఆ తర్వాత వాటిని పరిశీలించి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఆయన హామీ ఇచ్చారు.కాగా భోజనంలో జరిగిన గ్రామ సభకు రైతుల నుంచి వినతులు వెల్లువల వచ్చాయి. పట్టాదారు పాస్ పుస్తకాల్లో పేరు మార్పు,విస్తీర్ణంలో తేడాలు, ఎల్ పి ఎం నంబర్ల సబ్ డివిజన్ వంటి రకరకాల సమస్యల పరిష్కారం కోసం సుమారు 83 వినతులు వచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, క్లస్టర్ ఇన్చార్జి బొల్లవరం మల్లేశ్వర రెడ్డి,బాలకృష్ణ,మండల సర్వేయర్ పర్వీన్,వీఆర్వోలు నాగేశ్వరరావు,మద్దిలేటి, విలేజ్ సర్వేయర్ జావేద్ ,వివిధ గ్రామాల సర్వేలు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేంపెంట నుండి బదిలీపై వెళ్లిన పంచాయతి కార్యదర్శి టీ.తిప్పన్న, కొత్తగా వచ్చిన ఇన్చార్జి పంచాయతీ సెక్రటరీ ఖాదర్ భాషా లకు ఘనంగా సన్మానం చేసిన గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, టిడిపి నాయకులు



**పాములపాడు అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్):-** పాములపాడు మండలంలోని, వేంపెంట నుండి బదిలీపై వెళ్లిన గ్రామ పంచాయతీ కార్యదర్శి-టీ.తిప్పన్న, కొత్తగా ఇక్కడికి వచ్చిన నూతన ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి ఖాదర్ బాషా లకు గ్రామ సర్పంచ్ వై. మాణిక్యమ్మ,, తెలుగుదేశం పార్టీ నాయకులు శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్-వై.మాణిక్యమ్మ, టిడిపి నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, గంటా రమేష్, తదితర నాయకులు మాట్లాడుతూ సమస్యలు ఎల్లప్పుడు పరిష్కరిస్తూ, ఐదు సంవత్సరాలు పాటు అందరికీ అందుబాటులో ఉండి, గ్రామ అభివృద్ధికి తోడ్పాటున అందించిన పంచాయతీ సెక్రెటరీ టీ.తిప్పన్న ట్రాన్స్ఫర్ పై జూపాడుబంగ్లా మండలానికి వెళ్ళినందుకు గ్రామ టిడిపి నాయకులు, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు చాలా బాధ పడడం జరిగింది. ఇలాంటి వ్యక్తి మళ్ళీ దొరకడు అని కొనియాడారు

పంచాయతీ సెక్రెటరీ ట్రాన్స్ఫర్ అయినందుకు సన్మాన కార్యక్రమం ఐదు సంవత్సరాలు పని చేసినందుకు అందరం కలిసి ఘనంగా సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ రెడ్డి, నెమలి రమణారెడ్డి, ఘంట.రమేష్,మోహన్ గౌడు, ఆదిరెడ్డి, జనసేన శేషు, బాలస్వామి, వై.దానమయ్య, గంట.మధు సుధాకర్, నెంబర్ లక్ష్మన్న నాయక్, వార్డ్ మెంబర్ ఏసేపు, బోయ. శ్రీనివాసులు, ప్రభాకర్, ఏసన్న, చంద్ర నాయక్, సచివాలయ సిబ్బంది, హరిత రాయబారులు, అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ మరియు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com